# పత్రికా ప్రకటన

**తేది:08.03.2022**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం వర్శిటీ శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు ఆడిటోరియంలో తెలుగు శాఖ, వర్శిటీ మహిళా విభాగం మరియు కేంద్ర సాహిత్య అకాడమీ వారి సంయుక్త ఆధ్వర్యంలో **"అంతర్జాతీయ మహిళా దినోత్సవం – నారీ చైతన్య సదస్సు"** కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా వర్శిటీ వీసీ ఆచార్య తుమ్మల రామకృష్ణ, వర్శిటీ ప్రథమ మహిళ తుమ్మల విజయలక్ష్మి, గౌరవ అతిథిగా వర్శిటీ రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి, ఆత్మీయ అతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డా.ఓల్గా, విశిష్ట అతిథిగా కుప్పం ప్రిన్సిపల్ జూనియర్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జస్టిస్ వి.పల్లవి, ప్రత్యేక అతిథిగా వర్శిటీ పాలకమండలి సభ్యులు ఆచార్య ఎన్.సుశీల లు పాల్గొనగా సభాధ్యక్షులుగా వర్శిటీ తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య కె.శ్రీదేవి వ్యవహరించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా గుడుపల్లె ఎంపిపి సి.వరలక్ష్మి, కుప్పం ఎంపిపి హెచ్.ఎం.అశ్విని, కుప్పం ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల డా.ఎం.హరితలు పాల్గొన్నారు.

**ఆత్మీయ అతిథిగా పాల్గొన్న కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డా.ఓల్గా** మాట్లాడుతూ... మహిళా దినోత్సవం 1909లో మొట్టమొదట అమెరికాలో అది పోరాట దినోత్సవంగా ప్రారంభమైందని అన్నారు. స్త్రీలు తమ హక్కులకోసం పోరాడుకునే తరుణంలో అది మహిళా దినోత్సవంగా పరిణామం చెందుతూ వచ్చిందన్నారు. మహిళా కార్మికుల పరిస్థితి చాలా దారుణంగా ఉండేదని.. 24 గంటలు పనిచేయాల్సి వచ్చేదని.. కనీస సౌకర్యాలు సైతం ఉండేది కాదన్నారు. ఓ ప్రమాదంలో స్త్రీ మరణించినప్పుడు స్త్రీ కార్మికులందరూ తమ ఫ్యాక్టరీల నుండి పెద్దెత్తున వచ్చి అందరూ కలిసి ఒక గొప్ప ప్రదర్శన చేశారని అన్నారు. ఆ ప్రదర్శన స్ఫూర్తితో మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారని.. తదనంతరం క్రమంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా మార్పు చెంది దినోత్సవాన్ని జరుపుతూ వస్తున్నారని అన్నారు. అప్పట్నుంచి వరుసగా అనేక సంవత్సరాల పాటు ఎవరైతే మహిళా హక్కుల కోసం పోరాడుతున్నారో.. ఎవరైనాతై మహిళ హక్కుల కోసం ఆందోళన చెందుతున్నారో.. ఎవరైతే తమ హక్కులు తమకు కావాలని నినాదాలు చేస్తున్నారో వారు ప్రత్యేకంగా జరుపుకునేటువంటి రోజుగా జరుపుకుంటున్నారని అన్నారు. ప్రస్తుతం నిజంగా పోరాడే స్త్రీలు ఎంత మంది ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని ప్రశ్నించారు. మహిళా దినోత్సవం పేరిట అలంకరణ సామాగ్రిగా, ఒక అమ్మకపు సంస్కృతిగా సమాజంలో వ్యాపించజేస్తుండటం శోచనీయమన్నారు. పోరాట స్ఫూర్తిని నీరుగార్చేందుకు చాలా ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. స్త్రీలు అనేక రంగాల్లో కీలకంగా పనిచేస్తున్న తరుణంలో స్త్రీలను గౌరవిస్తూ.. గుర్తు చేసుకుంటూ.. స్త్రీల మీద జరుగుతున్న అఘాయిత్యాలు, నిర్భంధాలు, ఆంక్షలు వంటివి ఇంకా ఎందుకు పెరుగుతున్నాయో చర్చించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

విశిష్ట అతిథిగా పాల్గొన్న **కుప్పం ప్రిన్సిపల్ జూనియర్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జస్టిస్ వి.పల్లవి** మాట్లాడుతూ... మనదేశంలో ప్రాచీన కాలంలో మహిళలు అనేక రకాలుగా మతం పేరిట, సంస్కృతి పేరిట, ఆచారాల పేరిట హింసకు గురయ్యారని అన్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం రాకముందు హిందూ విడో స్త్రీ

మ్యారేజ్ యాక్ట్, బెంగాల్ సతీ రెగ్యులేషన్ యాక్ట్, ఏజ్ ఆఫ్ కన్సంట్ యాక్ట్ అనే ఈ మూడు చట్టాలు మహిళల అభివృద్ధికి రూపొందించారని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం అనేక చట్టాలు రూపొందించారని అన్నారు. మహిళలు పుట్టక ముందు నుండే హత్యకు గురవుతున్నారని, గర్భస్థ శిశువు ఆడ పిల్లలైతే అబార్షన్లు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మగవారైతే కుటుంబాన్ని వృద్ధి చేస్తారని, ఆడ పిల్ల పుడితే వేరే ఇంటికి వెళ్ళి ఆ కుటుంబాన్ని వృద్ధి చేస్తారని, తల కొరివి మగవారే పెడతాతరని.. అలా ఆడబిడ్డలైతే అబార్షన్లు చేయిస్తున్నారని అన్నారు. 1994లో ప్రీ కన్సెప్షన్ అండ్ ప్రీ నాటర్ దయాగ్నస్టిక్ టెక్నిక్స్ యాక్ట్‌ని చట్టాన్ని రూపొందించారని, ఈ చట్టం ప్రకారం గర్భంలో ఉన్నప్పుడు మగ, ఆడ నిర్ధారణ టెస్టు చేయడం, చేయించుకోవడం నేరమన్నారు. మూడు సంవత్సరాల జైల్ శిక్ష, మెడికల్ ప్రాక్టీషనర్స్, గైనకాలజిస్ట్‌లకు ఇండియన్ మెడికల్ కౌన్సిల్‌లో వారి ప్రాక్టీషర్‌ను 5 సంవత్సరాలు రద్దు చేస్తారన్నారు. 1938 చైల్డ్ మ్యారేజ్ రెస్ట్రిక్ట్ యాక్ట్ ప్రకారం 18 ఏళ్ళు నిండని బాలికలు, 21 ఏళ్ళు నిండని మగవారికి పెళ్ళి చేయకూడదని అలా కాదని వారికి బాల్యవివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని, అలా చేస్తే ఆ పెళ్లికి హాజరైన కుటుంబ సభ్యులు, బంధువులు మిత్రులకు సైతం శిక్షను విధిస్తారని.. రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు ఫైన్ విధిస్తారని తెలిపారు.

1848లో పుణె నగరంలో ఫ్రీ స్కూల్ ఫర్ గర్ల్స్ అనేది జ్యోతిరావు పూలే, సావిత్రి బాయిపూలేలు ప్రారంభించారని అన్నారు. ఒకప్పుడు మహిళలు ఎన్నో కష్టాలు, ఇబ్బందులు పడి ఇన్ని రకాలుగా విజయం సాధించారని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థినీ ఒక లక్ష్యాన్ని పెట్టుకుని ముందుకు సాగాలని అన్నారు. మహిళలు రాత్రిపూట ఒంటరిగా తిరగొద్దని సూచించారు. సెక్స్ అనేది పెళ్లికి ముందు చేయొద్దని.. ఎందుకంటే మోసం, అన్యాయం జరిగే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగా చేయాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, మనకు మనకు మనం మంచి వ్యక్తిత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మగవాళ్ళు ఎవరైనా విద్యార్థినీలపై అసభ్యంగా ప్రవర్తిస్తే మా కోర్టు ఖచ్చితంగా మీకు రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. కఠిన శిక్షలు తప్పక విధిస్తామని.. అయినా సెల్ఫ్ డిఫెన్స్ పద్ధతులను ప్రతి ఒక్క మహిళా నేర్చుకోవాలని సూచించారు. అర్ధరాత్రి ఆడది ఒంటిరిగా నడిస్తేనే నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని మహాత్మా గాంధీ అన్నారని.. అయినా ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా మహిళలపై అరాచకాలు తగ్గడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆడ పిల్లలు ఎంతో హింసలకు గురవుతున్నారని, నిర్భయ లాంటి వారు తనను తాను కాపాడుకోలేక దారుణంగా చనిపోయిందన్నారు. కాబట్టి ప్రతి ఒక్క మహిళా తమను కాపాడుకునేందుకు కరాటే లాంటి వాటిని ఖచ్చితంగా నేర్చిపెట్టుకోవాలని కోరారు. నా చిన్నప్పుడే ఐదు సంవత్సరాలలోనే నా తల్లి చనిపోయారని, నా తండ్రి రెండవ వివాహం చేసుకున్నారని, అయినా కూడా ఎన్నో కష్టాలు ఓర్చి చదువుకున్నానని, సంకల్పం వదలకుండా, లక్ష్యం వదల కుండా జీవితంలో ఏదో సాధించాలని అనుకుని, నా పెళ్ళి అనంతరం నా భర్త లాకోర్సు ను కొనసాగించి నన్ను ప్రోత్సహించడంతో ఈ రోజు జడ్జిగా బాధ్యతలు చేపడుతున్నాని అన్నారు. కుప్పంలోనే ఎన్నో నేరాలు, కేసులు చూస్తున్నానని మైనర్లు లేచిపోయి గర్భం దాల్చి మళ్లీ విడిపోయి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. స్త్రీ లేనిదే జననం లేదు.. స్త్రీ లేనిదే గమనం లేదు.. స్త్రీ లేనిదే జీవం లేదు.. స్త్రీ లేనిదే అసలు సృష్టే లేదని ముగించారు.

ఈ కార్యక్రమంలో వర్సిటీ మహిళా విభాగం టి.శోభారాణి, ఆచార్య జె.వి.సత్యవాణి, డా.ఎస్.విజయవర్ధిని, వర్సిటీ బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**– డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


DRAVIDIAN UNIVERSITY


DRAVIDIAN UNIVERSITY
అంతర్జాతీయ మహిళా దినోత్సవం - నారీ చైతన్య సదస్సు
08.03.2022



